# మనం
## మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం | 19 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9




## బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...






9 లో

# ఓటు వేసుకో... రాత మార్చుకో




ప్రజాస్వామ్య నినాదానికి ఓటింగ్ మూల స్తంభం. ఓటు అనేది మనకోసం మాట్లాడే సామర్థ్యాన్ని ఇస్తుంది. ప్రభుత్వం నుండి మనకేం కావాలో డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వాన్ని నడిపించడానికి మంచి నాయకున్ని ఎన్నుకోవడంలో ఓటు సహాయపడుతుంది. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ కీలకం. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ప్రభుత్వాన్ని మిగతా 2లో..





- భవిష్యత్తుకు బాటలు వేసేది ఓటు
- 18 సంవత్సరాలు నిండిన వారందరూ అర్హులే
- అవగాహన కల్పిస్తున్న అధికారులు
- ఈనెల 30 వరకు నూతన ఓటరు నమోదుకు అవకాశం
- తొలిసారిగా జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

సిద్ధిపేట రూరల్, అక్టోబర్ 19, మనం న్యూస్: ప్రజాస్వామ్యంలో ప్రజలకు అత్యంత శక్తివంతమైనది ఓటు హక్కు. ప్రజలు ప్రజల కోసం ప్రజల చేత అనే

# దద్దరిల్లిన దౌల్తాబాద్

- హోరెత్తిన బిఆర్ఎస్ నినాదాలు
- కాంగ్రెస్ బస్సు యాత్ర తుస్సే
- ల్యాడ్‌మాఫియాకు కేరాఫ్ పిసిసి చీఫ్
- కర్ణాటకలో అమలుకాని హామీలు తెలంగాణలో ఎలా చేస్తారు
- ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి

8 లో



# రంగంలోకి కేసీఆర్

- గజ్వేల్‌పై స్పెషల్ ఫోకస్
- అసంతృప్తులను బుజ్జగించే యత్నం
- ఒక్కటిగా వెళ్దామంటూ సూచన
- ఈ నెల 20న ప్రత్యేక సమావేశం

సిద్దిపేట, అక్టోబర్ 19, మనం న్యూస్ ప్రతినిధిః గజ్వేల్ నియోజక వర్గంలో ఇటీవల బిఆర్ఎస్ పార్టీలో నెలొకిన్న ముసలాన్ని పరిష్కరించే బాధ్యత స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆరే భుజాన వేసుకుం టున్నట్లు అత్యంత విశ్వసనీయంగా తెలుస్తుంది. ఒక వైపు రాబోయే సార్వత్రిక ఎన్నికల కోసం ఒకేసారి అభ్యర్థుల ప్రకటన, బి ఫామ్‌ల అంద జేత, నియోజకవర్గ పర్యటనతో కేసీఆర్ బిజీ బిజీ ఉండగా ఒక్కసారిగా గజ్వేల్‌లో కేసీఆర్ మమ్మల్ని పట్టించుకోవడం లేదంటూ ఓ వర్గం బాహాటంగానే విమర్శలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. టీ కప్పులో



తుఫానులా ఉన్న అసంతృప్తులను ఇలాగే వదిలిస్తే చిలికి చిలికి గాలివా నలా మారుతుందనే భయంతో, ఆ పరిస్థితులు రావద్దనే ఉద్దేశంతో అందరం సమిష్టిగా పని చేద్దాం... మిగతా 2లో..

# ఓటు వేసుకో.... రాత మార్చుకో

మొదటి పేజీ తరువాయి..

ఎన్నుకోవడానికి ఎన్నికలలో ఓటు వేయడానికి, ప్రజలందరూ చైతన్యవంతులై ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు మంచి నాయకున్ని ఎన్నుకోవచ్చు. ఓటింగ్ శాతం పెరిగినట్లయితే ఆ ప్రాంత గుర్తింపు అంతటా తెలుస్తుంది. ఇప్పటికే అధికారులు ఓటు ఆవశ్యకత, ఓటు హక్కు పొందడానికి అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంవత్సరం కొత్తగా ఓటర్ల నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశాన్ని కల్పించింది. ఈనెల 9వ తేదీన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగా అక్టోబర్ 4న ఓటరు జాబితాను ప్రకటించారు. షెడ్యూల్ వచ్చిన తర్వాత కూడా కొత్త ఓటరు నమోదుకు చివరి అవకాశం కల్పించింది. కేవలం ఫారం – 6 ద్వారా కొత్త ఓటర్లు దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే అధికార యంత్రాంగం ఓటరు నమోదుకు మార్పులు చేర్పులతో అవకాశం ఇచ్చింది. ఆ దరఖాస్తులన్నింటిని పరిగణలోకి తీసుకొని అక్టోబర్ 4వ తేదీన తుది ఓటరు జాబితాను విడుదల చేసింది. షెడ్యూల్ వచ్చిన తర్వాత కూడా చివరి అవకాశంగా ఓటరు నమోదుకు మళ్లీ గడువు పెంచింది. అక్టోబర్ 4న విడుదలైన ఓటరు లిస్టు పోలింగ్ కేంద్రాల వారీగా ఉండగా ఇప్పుడు కొత్తగా నమోదయ్యే వారి లిస్టు సప్లిమెంట్‌గా ప్రచురిస్తారని అధికార వర్గాలు తెలిపాయి. 2023 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఈనెల 31వ తేదీ వరకు ఆధార్‌కార్డు, వయసు ధృవీకరణ పత్రం అందజేస్తే వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకునే సువర్ణావకాశాన్ని ఎన్నికల సంఘం అందజేసింది. జిల్లాలో ఇప్పటి వరకు 9 లక్షల 25 వేల 398 మంది ఓటర్లు ఉండగా ఈ అవకాశం కల్పించడంతో ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎన్నికల సంఘం అనేక అవకాశాలు కల్పిస్తూ ఉండగా 12 విభాగాల ఉద్యోగులతోపాటు తొలిసారిగా జర్నలిస్టులకు కూడా ఈసారి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించింది. ఎఫ్‌సిఐ, ఏఏఐ, పిఐబి, ఏఐఆర్, విద్యుత్ శాఖ, రైల్వే, వైద్య ఆరోగ్య, ఆర్టీసి, పౌరసరఫరాల శాఖ, బిఎస్ఎన్ఎల్, వార్తల సేకరణ కోసం ఈసి నుండి పాస్ పొందిన జర్నలిస్టులు, ఫైర్ సిబ్బందికి కొత్తగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ పొందాలనుకున్న వారు నవంబర్ 7వ తేదీలోగా ఫారం 12 (డి)ని దరఖాస్తు చేసుకోవాలి.

## రంగంలోకి కేసీఆర్

మొదటి పేజీ తరువాయి..

విజయంలో భాగస్వాములవుదాం... అనే సంకేతాన్ని బలంగా పంపించేందుకు స్వయానా కేసీఆరే రంగంలోకి దిగుతున్నారు. ఇటీవల నెలకొన్న తాజా పరిస్థితులపై కేసీఆర్ ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ వివరాలను తెలుసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఒక వైపు బీజేపీ నుండి ఈటెల రాజేందర్ పోటీ చేస్తారనే ఊహాగానాలు, మరో వైపు బిఆర్ఎస్‌లో నెలకొన్న అసంతృప్తి చివరకు ఎక్కడికి దారి తీస్తుందోనన్న ఉద్దేశంతో స్వయానా అన్నింటికీ ఫుల్‌స్టాప్ పెట్టేందుకు కేసీఆరే రంగంలోకి దిగుతున్నారు.


### ఈనెల 20న భేటి

నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో కేసీఆర్ ప్రత్యేక సమావేశం అవుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గానికి శివారులో సికింద్రాబాద్ వెళ్లే దారిలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈనెల 20న జరిగే సమావేశానికి ముఖ్య నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా గ్రామ పార్టీల అధ్యక్షులు, జిల్లా, మండల స్థాయి నాయకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు, ఇందుకు ప్రతి ఒక్కరికి సమాచారం చేరినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కేసీఆర్ తమతో మాట్లాడితే తప్ప నిర్ణయం తీసుకుంటామని అల్టిమేటం ఇచ్చిన క్రమంలో వాటన్నింటికీ చెక్ పెట్టేందుకు స్వయానా అధినేతే అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

### అసంతృప్తులు శాంతించేలా

ఈ నెల 20వ తేదీన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇటీవల బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా గళం విప్పిన వారంతా మళ్లీ గాడిలో పడతారా లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో సమావేశమైన ముఖ్య నేతలంతా ప్రాధాన్యత దక్కడం లేదని, కొత్త వారికి అవకాశాలు ఇస్తున్నారంటూ బాహాటంగానే విమర్శలు చేసిన నేపథ్యంలో వారిని సంతృప్తిపరిచేందుకు కేసీఆర్ ఏ విధంగా వ్యూహాన్ని రచిస్తున్నారో అన్నది కాస్తంత ఉత్కంఠగానే మారింది. ఏది ఏమైనా అభినవ చాణక్యుడిగా పేరున్న కేసీఆర్ అసంతృప్తులు, పాత, కొత్త తరాన్ని ఏకం చేసి బిఆర్ఎస్‌ను బలమైన శక్తిగా నియోజకవర్గంలో మార్చేందుకు ఈ సమావేశం దోహదపడుతుందని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## శాకాంబరిగా అమ్మవారి దర్శనం



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 19, మనం న్యూస్: దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి సిద్దిపేట అర్బన్ మండలం పరిధిలోని బట్టిరామన్నపల్లి గ్రామంలో అమ్మవారు శాకాంబరి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు

### -జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి, అక్టోబర్ 19, మనం న్యూస్: ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు సీజ్ చేసిన నగదు విడుదలకు జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో జిల్లా గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. శరత్ తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీలో నోడల్ అధికారిగా డిసిఓ తుమ్మ ప్రసాద్ సభ్యులుగా డిటిఓ కవిత, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావును నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కమీషన్ ఇనబంధనల మేరకు రూ. 50 వేలకు మించి ఆధారాలు లేకుండా ఎవరైనా డబ్బు రవాణా చేస్తే సీజ్ చేయడం జరుగుతుందన్నారు. సీజ్ చేసిన నగదుకు సంబంధించి ధృవీకరణ పత్రాలు గ్రీవెన్స్ కమిటీలో సమర్పించినట్లయితే కమిటీ పరిశీలించి నగదును విడుదల చేస్తుందన్నారు. జిల్లా గ్రీవెన్స్ కమిటి అధికారులను 91001 15691, 92814 87272, 77999 34135 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## నవంబర్ 5న ఛలో హలో మాదిగ ఛలో ఇందిరా పార్కు

### ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దిని రాజమల్లయ్య



దుబ్బాక, అక్టోబర్ 19, మనం న్యూస్: నవంబర్ 5వ తేదీన హలో మాదిగ ఛలో ఇందిరాపార్కు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంఆర్‌పిఎస్ టిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దిని రాజమల్లయ్య తెలిపారు. గురువారం దుబ్బాకలో ఛలో ఇందిరా పార్కు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభాలో అధిక శాతం ఉన్న మాదిగలు సామాజిక ఆర్థిక, రాజకీయ, న్యాయమైన వాటాకై పోరాడడానికి సిద్ధం కావాలన్నారు. మాదిగ, మాదిగ ఉప కులాల జాతి అభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీలు మాదిగ డిక్లరేషన్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు మాదిగలకు 23 సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. డప్పు చెప్పు వృత్తిదారులకు తక్షణమే రూ. 4 వేల పెన్షన్ ప్రకటించాలని, పదేళ్ల కాలంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. అదేవిధంగా పలు డిమాండ్లతో కూడిన సమావేశాన్ని నవంబర్ 5న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించడం జరుగుతుందని, ఈ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుబ్బాక రాజయ్య మాదిగ, కర్రల చంద్రం, నర్సింలు, రమేష్, ప్రశాంత్, బాలయ్య, నర్సయ్య, రాజయ్య, సుంచు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ కార్యక్రమాలు విస్తృతం చేయాలి

### ఓటరు టర్న్‌ఔట్ తక్కువగా ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శరత్





సంగారెడ్డి, అక్టోబర్ 19, మనం న్యూస్: సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి సంబంధిత అధికారులతో స్వీప్ యాక్షన్ ప్లాన్‌పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వేతర సంస్థలు, అన్ని పరిశ్రమల్లో ఓటర్ అవగాహన ఫోరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా ఏరియాల్లో ప్రతి ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్న ఒకరిని నోడల్ అధికారిగా నియమించి ఓటు వినియోగంపై అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వందశాతం ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలన్నారు. ఓటర్ టర్న్‌ఔట్ తక్కువగా ఉన్న ప్రాంతాలపై దృష్టి సారించి, స్వయం సహాయక సంఘాల మహిళలకు ఓటు వేయడంపై ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. మహిళలకు, విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షలో స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్‌రెడ్డి, డిఆర్‌ఓ నగేష్, పరిశ్రమల శాఖ జిఎం ప్రశాంత్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి వసంత కుమారి, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, డిసిఓ ప్రసాద్ డిటిఓ కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బంది శిక్షణకు ప్రణాళిక సిద్ధం చేయాలి

### -ఎన్నికల విధులపై అవగాహనతోనే సాఫీగా నిర్వహణ సాధ్యం

### -జిల్లా ఎన్నికల అధికారి డా. శరత్




సంగారెడ్డి, అక్టోబర్ 19, మనం న్యూస్: ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో నిర్వర్తించినపుడే ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శరత్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాస్టర్ ట్రైనర్లు ప్రతి అంశంపై త్వరగా అవగాహన చేసుకోవాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చేటప్పుడు వారి సందేహాలను నివృత్తి చేయాలని, ముందుగా తాము తీసుకున్న శిక్షణలోని ప్రతి అంశంపై పట్టు కలిగి ఉండాలన్నారు. ఎన్నికల సిబ్బంది అవగాహనతో పని చేస్తేనే ఎన్నికలు బాగా జరుగుతాయన్నారు. మాక్ పోలింగ్ నిర్వహణ, ఈవియం ఆపరేట్ చేయడం, ప్రిసైడింగ్ అధికారుల విధులు, బాధ్యతలు, ప్రీ పోల్, పోలింగ్ తర్వాత చేయాల్సిన పనులను వివరించాలన్నారు. ప్రతి అంశంపై ప్రిసైడింగ్ అధికారులు చేయవలసినవి, చేయకూడనివి స్పష్టంగా వివరించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది శిక్షణకు సంబంధించి ప్రణాళిక సిద్ధం చేయాలని రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో డిఆర్‌ఓ నగేష్, మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్‌రెడ్డితోపాటు రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# తీరొక్క పూల పండుగ బతుకమ్మ

### ఎస్‌డిఆర్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎం. వెంకటరమణ

### సురభి దయాకర్‌రావు ఫార్మసీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

తొగుట, అక్టోబర్ 19, మనం న్యూస్: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా పిలిచే తీరొక్క పూల పండుగ మన తెలంగాణ బతుకమ్మ పండుగ అని సురభి దయాకర్‌రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డా. మాచర్ల వెంకటరమణ కొనియాడారు. బతుకమ్మ పండుగ ముందస్తు సంబరాల్లో భాగంగా గజ్వేల్ మండలం రమ్మనగూడ శివారులోని సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాలలో గురువారం కళాశాల విద్యార్థినిలు సిబ్బందిచే బతుకమ్మ పండుగను కళాశాల సెక్రటరీ ఎమ్మెల్సీ సురభి వాణిదేవి ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బతుకమ్మ అనగానే తెలంగాణ ప్రజలకు ఓ ప్రైత్యేకమైన పండుగలా భావించి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పూవులను పూజించే పండుగఅన్నారు. తొమ్మిది రోజుల పాటు ఆడపడుచులు ఈ పండుగను నిర్వహిస్తారని దేశంలో ఎన్నో పండుగలు ఉన్నాకూడా బతుకమ్మ పండుగలో సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసి వాటికి మన దేశంలో విశిష్టస్థానం ఉందని, అందులో రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు విశిష్ట స్థానం ఉంటుందన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగకు విశిష్ట స్థానం ఉంటుందన్నారు. తెలంగాణ అంటేనే బతుకమ్మ అని, బతుకమ్మ అంటేనే తెలంగాణ అనే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం పండుగలు నిర్వహిస్తుందని కొనియాడారు. బతుకమ్మ ఒక సామాజిక ఉత్సవంగా కుల మత వర్గ ప్రాంత



సాంప్రదాయాలకు అతీతంగా జరుపుకుంటారని తెలిపారు. కళాశాలలో చదువుతోపాటు తెలంగాణ పండుగల ప్రాశస్త్యాన్ని తెలిపే విధంగా పలు రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అందంగా బతుకమ్మలు పేర్చిన విద్యార్థినిలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డా. శేష ఫణీంద్ర, డా. ఆర్. నిర్మల, చెరుకు రెడ్డి, సౌమ్య, సౌందర్య, ఈశ్వర్, పూజిత, భారతి, బి. అరుణ, మజీద్, కృష్ణ, కె. అరుణ, ప్రవీణ్, కరుణాకర్ అనిల్, లింగం విద్యార్థులు పాల్గొన్నారు.








## వృద్ధులకు బట్టల పంపిణీ

కొండపాక, అక్టోబర్ 19, మనం న్యూస్: కుకునూరుపల్లి మండల కేంద్రంలో గ్రామ మాజీ సర్పంచ బతుకమ్మ, దసరా సందర్భంగా వృద్ధులకు బట్టలు పంపిణీ చేశారు. కుకునూరుపల్లిలో మాజీ సర్పంచ్ బోధనపట్ల ఐలం శివ సుమారు వంద మందికి బట్టలు పంపిణీ చేసి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు.

## ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంలో బెజ్జంకి





బెజ్జంకి, అక్టోబర్ 19, మనం న్యూస్: 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు రెగ్యులర్ కోర్సులతోపాటు నాలుగు సంవత్సరాల వృత్తి విద్య కోర్సులు (ఒకేషనల్) అయినటువంటి అపారల్, మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. పది రోజుల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకు అనుమతిని ఇచ్చినందుకు అపారల్ ఒకేషనల్ ట్రైనర్ నజియా మేడం, మీడియా ఎంటర్‌టెన్‌మెంట్ వొకేషనల్ ట్రైనర్ రమ్య మేడం ప్రిన్సిపల్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. 12వ తేదీ నుండి అక్టోబర్ 21వ తేదీ వరకు 10 రోజుల విద్యతోపాటు వృత్తివిద్యా ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం వలన అపారల్ కోర్సు, మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ చదువుతున్న విద్యార్థులకు నిజజీవిత అనుభవాలతో పాటు శిక్షణ భవిష్యత్తులో స్వయం ఉపాధి అవకాశాలు కల్గిస్తాయని ప్రిన్సిపల్ హార్జిత్ కౌర్ తెలియజేశారు.

## ప్రజా సంక్షేమానికి బిఆర్‌ఎస్ పథకాలు దోహదం

### బిఆర్‌ఎస్‌లో చేరిన మూర్తి కర్ణాకర్‌రెడ్డి

### పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి



దుబ్బాక, అక్టోబర్ 19, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీలో చేరడం జరిగిందని మూర్తి కర్ణాకర్‌రెడ్డి అన్నారు. గురువారం రోజున ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎంపి బిఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్ అందిస్తున్నారని, రైతులు చల్లగా ఉండాలని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాంటి నాయకున్ని మరొకసారి ముఖ్యమంత్రిని చేయాలనే ఉద్దేశంతో నేడు బిఆర్‌ఎస్‌లో చేరడం జరిగిందన్నారు. నేడు జరిగే ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నేడు బిఆర్‌ఎస్‌లో మూర్తి కర్ణాకర్‌రెడ్డి చేరడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. పార్టీలో చేరిన ప్రతి వ్యక్తికి సముచిత న్యాయం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ వేణుగోపాల్, పద్మనాభునిపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

నంగునూరు, అక్టోబర్ 19, మనం న్యూస్: మండల పరిధిలోని రాజగోపాల్‌పేట గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డియర్ ఫ్రెండ్స్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాలుగవ రోజు దుర్గ అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. మొదటి సంవత్సరం దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా పురోహితుల ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారి కృపతో గ్రామస్తులు సుభిక్షంగా ఉండాలని ఆ అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. దుర్గామాతను నెలకొల్పి భక్తి శ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, అమ్మవారి కృప కటాక్షాలు పొందాలని ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

### శ్రీ మహమ్మాయి దేవి ఆలయంలో

## ఘనంగా కుంకుమ పూజలు



చేర్యాల, అక్టోబర్ 19, మనం న్యూస్: చేర్యాల పట్టణ కేంద్రంలోని శ్రీ మహమ్మాయి దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం ఘనంగా కుంకుమార్చనలు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నేతృత్వంలో ఆలయ పూజారి పానుగంటి తిరుపతయ్యాచారి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పి. ఆంజనేయులు, కార్యదర్శి ఎం. నర్సింహులు, కోశాధికారి కాసుల చిన్న శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు గురుమూర్తి, శ్రీహరి, కుమార స్వామి, కమిటీ మెంబర్లు మల్లేశం, కృష్ణమూర్తి, భరత్ కుమార్, విష్ణువర్ధన్, ముఖ్య సలహాదారులుగా ఉప్పల ప్రభాకర్, బి. లక్ష్మీనారాయణ, కాసుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తల బుజ్జగింపు



కొండపాక, అక్టోబర్ 19, మనం న్యూస్ః బిఆర్ఎస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలను చిన్న చూపు చూస్తున్నారని, ఒంటెద్దు పోకడతో నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తూ తిరుగుబాటు చేసిన కొండపాక మండల బిఆర్ఎస్ నాయకులను బుజ్జగించేందుకు రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు గురువారం కార్యకర్తలతో సమావేశమై బుజ్జగించారు. ఈ సందర్భంగా అధిష్టానం పంపిన దూతతో అసమ్మతి నాయకులు మండలంలో పెత్తనం చెలాయిస్తున్న నాయకులు మండలంలో బిఆర్ఎస్ పార్టీని సర్వనాశనం చేశారన్నారు. కార్యకర్తలకు సమాచారం ఇవ్వకుండా తన అనుచరులకే ప్రాధాన్యత ఇస్తూ సీనియర్ నాయకులను విస్మరించారన్నారు. శుక్రవారం జరిగే సీఎం నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కార్యకర్తలు ఆధిపత్యం చలాయిస్తున్న వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి వంటి పథకాలను అనర్హులకు కట్టబెట్టారని, ప్రస్తుతం పెత్తనం చెలాయిస్తున్న నాయకులే ఓట్లు అడగాలని మేము ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతామని ప్రశ్నించారు. రేపు సీఎం ఏర్పాటు చేసే సమావేశంలో మాకు అవకాశం కల్పించి మాతో సంప్రదింపులు జరిపి ఒప్పిస్తే ప్రస్తుతం కొనసాగుతున్న నాయకత్వాన్ని మార్చి అందరికీ ఆమోదయోగ్యమైన నాయకునికి బాధ్యతలు అప్పగిస్తే తప్ప మేము పార్టీకి సేవ చేయలేమని హెచ్చరించారు. ప్రస్తుతం నాయకత్వం వహిస్తున్న మండల నాయకులను ఎవరు నియమించారని ప్రశ్నించారు.

## ఆరెపల్లిలో చండీ హోమం



కొండపాక, అక్టోబర్ 19, మనం న్యూస్ః నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అమ్మవారి వద్ద గురువారం చండీహోమం నిర్వహించారు. మండల పరిధిలోని ఆరెపల్లి గ్రామంలో నెలకొల్పిన అమ్మవారి వద్ద చండీహోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ప్రతి రోజు అమ్మవారి సన్నిధిలో అనదాన ప్రసాద వితరణ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## త్రిపుర గవర్నర్‌ను కలిసిన బూరుగు సురేష్



చేర్యాల, అక్టోబర్ 19, మనం న్యూస్ః ఆంధ్రప్రదేశ్ బీజేపి మాజీ అధ్యక్షులు త్రిపుర గవర్నర్‌గా ఎంపికైన ఇంద్రసేనారెడ్డిని గురువారం బీజేపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ ప్రధాని అయిన తర్వాత రాష్ట్ర నాయకులకు అనేక పదవులు వస్తున్నాయని కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. వారి వెంట చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల నాయకులు ఉన్నారు.

## ఆధారాలు లేకుండా డబ్బులు తీసుకువెళ్తే సీజ్ చేస్తాం

**-ఆధారాలు లేని 195 స్టీల్ టిఫిన్‌బాక్స్‌లు**

**రూ.62 వేల నగదు స్వాధీనం**

**-తొగుట ఎస్ఐ బి. లింగం**



తొగుట, అక్టోబర్ 19, మనం న్యూస్ః ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఆధారాలు లేకుండా ఎవరైనా డబ్బులు కానీ వస్తువులు కానీ తీసుకువెళ్లినట్లయితే వెంటనే సీజ్ చేస్తామని తొగుట ఎస్ఐ లింగం తెలిపారు. పోలీస్ చెక్‌పోస్టులో ఆగంగా వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా గురువారం ఎఫెస్‌టిటీమ్ ఇంచార్జ్ ఎంపిఓ చందన పోలీస్ సిబ్బందితో కలిసి తుక్కాపూర్ శివరులో వాహనాల తనిఖీ చేయగా రాయపోల్ మండలం చిన్నమాసాన్‌పల్లికి చెందిన ఆవుల దుర్గారెడ్డి ఎలాంటి కాగితాలుగానీ, బిల్లులు గాని లేకుండా 195 స్టీల్ టిఫిన్ బాక్సులు తీసుకువెళ్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా తొగుట మండలం రాంపూర్‌కు చెందిన జంగిటి నర్సింలు వద్ద లభించిన రూ. 62 వేలకు ఎలాంటి ఆధారాలు లేనందున సీజ్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సిపి ఆదేశాల మేరకు స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీమ్‌ల ద్వారా 10 చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎఫెస్‌టి టీమ్‌లు కూడా విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరైనా డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో వాటికి సంబంధించిన పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటిని ధృవపత్రాలు చూపించి డబ్బులు రిలీజ్ చేయించుకోవచ్చని తెలిపారు.

## విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి





మిరుదొడ్డి, అక్టోబర్ 19, మనం న్యూస్ః ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై రైతు మృతి చెందిన సంఘటన మిరుదొడ్డి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మిరుదొడ్డి గ్రామానికి చెందిన సత్తు బాల్‌రెడ్డి (55) తన వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ తీగలు తెగి ఉన్న విషయాన్ని గమనించకుండా వాటిని తాకడంతో విద్యుత్ షాక్‌తగిలి రైతు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగానే రైతు మృతి చెందాడని స్థానికులు ఆందోళనకు దిగారు. మిరుదొడ్డి ఎస్ఐ నరేష్ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు. పొలంలో విగత జీవిగా పడి ఉన్న మృతుడు బాల్‌రెడ్డి మృతదేహాన్ని చూసి కుటుంబీకులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరయ్యారు. అనంతరం కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## బీజేపిలో చేరిన ముదిరాజ్ సంఘం నాయకులు

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



మిరుదొడ్డి, అక్టోబర్ 19, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు కొంతమంది గురువారం దుబ్బాక శాసనసభ్యులు రఘునందన్‌రావు సమక్షంలో బీజేపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సాదరంగా ఆహ్వానించారు. ముదిరాజ్‌లకు అన్యాయం చేస్తున్న పార్టీలో తాము కొనసాగమని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రామస్వామి, దీపంపల్లి కనకయ్య, బాల్‌రాజు, సత్తయ్యతోపాటు కొంతమంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల్లో రెండుసార్లు అవకాశ ఇస్తే దుబ్బాకను అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతో రుద్రారం గ్రామంలో నూతన బిటి రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో దుబ్బాక ఎమ్మెల్యేగా బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావును గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## నవీన్‌కుమార్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



మిరుదొడ్డి, అక్టోబర్ 19, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో ప్రమాదానికి గురైన ఉద్దమారి నవీన్‌కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేసే నవీన్ కుమార్ ప్రమాదానికి గురి కావడం చాలా బాధాకరమన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బాల్‌నర్సాగౌడ్, బాలు యాదవ్, చంద్రశేఖర్, సతీష్, ముత్యాలు, బాబు, బాల్‌నర్సు, మహేందర్, బాల్‌రాజు, కర్ణాకర్‌తోపాటు పాల్గొన్నారు.

# నేడు దుబ్బాకలో నారీ వందన శక్తి

### -హాజరుకానున్న కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ

### -పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు తరలి రావాలి

### -దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దుబ్బాక టౌన్, అక్టోబర్ 19, మనం న్యూస్ః కేంద్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధికి, మహిళలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. గురువారం రోజున తిరుమల గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మహిళలకు కేంద్ర ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్ అమలు చేసినందున నారీ వందన శక్తి కార్యక్రమాన్ని లచ్చపేట రోడ్డులోని తిరుమల





ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ హాజరవుతున్నారన్నారు. కావున దుబ్బాక పట్టణంతో పాటు దుబ్బాక నియోజకవర్గంలోని మహిళలు, ప్రజలు, బీజేపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన యువకులు రఘునందన్‌రావు సమక్షంలో బీజేపి పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్‌చారి, మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి , నాయకులు దూలం వెంకట్ గౌడ్, సుంకుప్రవీణ్, మచ్చ శ్రీను, పుట్టవంశీ, కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కొండె ఎల్లారెడ్డి, తొగుట రవిందర్, మాధవనేని భాను ప్రసాద్, శ్రీకాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాతను దర్శించుకున్న ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి



జగదేవ్‌పూర్, అక్టోబర్ 19, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో దుర్గ యూత్ గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి వద్ద ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ఇక్కడికి రావడం జరిగిందని, ఆ తల్లి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనకలక్ష్మి చంద్రం, ఉప సర్పంచ్ తీగుల్ల బాలకిషన్, కొండపోచమ్మ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య, మండల కో ఆప్షన్ ఎక్బాల్, దుర్గా యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోడీ బిసిబంధు పథకాలకు పేర్లను నమోదు చేసుకోవాలి

చేర్యాల, అక్టోబర్ 19, మనం న్యూస్ః బిసి కులాలకు చెందిన సోరుదల సంక్షేమం కోసం బీజేపి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విశ్వకర్మ యోజన మోడీ బిసి బంధు పథకాలకు చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో క్యాంప్ నిర్వహిస్తున్నట్లు బిసి సోదరులందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని బీజేపి నాయకులు చక్రధారి కోరారు. బిసి కులవృత్తులు అన్నింటికీ రూ. 3 లక్షల చొప్పున కేంద్ర ప్రభుత్వం ఖాతాలో జమ చేస్తుందని, బ్యాంకు పాస్ బుక్, ఆధార్‌కార్డు, రేషన్ కార్డులు తీసుకొని సీతారామయ్య పంతులు ఇంటి వద్దకు రావాలని మహిళా మోర్చ నాయకురాలు ఉమారాణి విజ్ఞప్తి చేశారు. విశ్వకర్మ యోజన పథకం ఆకునూరు సమన్వయకర్తలు కార్తీక్‌రెడ్డి, సమ్మయ్య, హరివర్ధనరెడ్డి, విష్ణురెడ్డి, సిద్ధారెడ్డి, శేఖర్‌లు బిసిలందరూ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. 18 కుల వృత్తులకు ప్రయోజనం చేకూర్చేలా విశ్వకర్మ యోజనను కేంద్రం తీసుకువచ్చిందని, ఆకునూరు బిసిలు, ఎస్‌సి మోచి కులస్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కేసీఆర్‌కు మద్ధతుగా విశ్రాంత ఉద్యోగుల తీర్మానం



గజ్వేల్, అక్టోబర్ 19, మనం న్యూస్ః సీఎం కేసీఆర్‌కు మద్ధతుగా విశ్రాంత ఉద్యోగులు మద్ధతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు విశ్రాంత ఉద్యోగులంతా కలిసి సీఎం కేసీఆర్‌ను మూడవ సారి ముఖ్యమంత్రి కావాలని, మరిన్ని సేవలు తెలంగాణ ప్రజలకు అందించాలని కోరుతూ కేసీఆర్‌కు మద్ధతుగా ఏకగ్రీవ తీర్మానం చేసిన కాపీని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలకు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ రాజమౌళి, వైస్ ఛైర్మన్ జకీయొద్దీన్, ఆత్మ కమిటీ ఛైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రవిందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, లింగారెడ్డి, వై. రాజ్యం, కౌన్సిలర్లు కిషన్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



గజ్వేల్, అక్టోబర్ 19, మనం న్యూస్ః తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను గురువారం ప్రగతి వొకేషనల్ జూనియర్ కళాశాల గజ్వేల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అంబదాస్ మాట్లాడుతూ ప్రకృతిలో మమేకమై నిర్వహించుకునే పండుగ బతుకమ్మ పండుగ అని, చెడుపై మంచి విజయం సాధించిన రోజు విజయదశమి అని పండుగల విశిష్టతను తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ చౌదరి మాట్లాడుతూ పూవులతో దేవుడిని పూజిస్తారని, పూవులను దేవతలుగా భావించి జరుపుకునే ఏకైక తెలంగాణ పండుగ బతుకమ్మ పండుగ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

### అరచేతిలో ఐదంగుళాల బతుకమ్మ

బతుకమ్మ పండుగను పురస్కరించుకొని అరచేతిలో 5 అంగుళాల బతుకమ్మను ఐదు రకాల పప్పు దినుసుల(శనగ, మినప, కంది, ఎర్ర, పెసరుపప్పు)ను ఉపయోగించి అద్భుతంగా తయారు చేశారు గజ్వేల్ పట్టణానికి చెందిన రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర స్థాయి కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేవుడిని అయినా పూవులతో పూజిస్తామని, కానీ ఆ పూవులకే పూజ చేసే గొప్ప సంస్కృతి బతుకమ్మ పండుగ అన్నారు.



## గూడులేని అవ్వకు బీజేపి నేత నందన్ గౌడ్ తోడు

### గూడు కట్టించి హామీ నిలబెట్టి గృహప్రవేశం



గజ్వేల్, అక్టోబర్ 19, మనం న్యూస్ః గూడులేని అవ్వకు గూడు కట్టించి బీజేపి గజ్వేల్ అసెంబ్లీ ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద సాయిగౌడ్ తోడుగా నిలిచారు. గత కొన్ని రోజుల క్రితం ఇంటిని నిర్మించి గృహ ప్రవేశం అయ్యేలా కృషి చేస్తానని ఆ వృద్ధ మహిళకు హామీ ఇచ్చి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నాడు. గజ్వేల్ నియోజకవర్గంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి 9వ వార్డులో నివాసముండే నిరుపేద మహిళ మాదారం బుచ్చమ్మ గత కొన్ని నెలల క్రితం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంలో గొడుగు కింద ఉండి కాలం వెల్లదీస్తున్న విషయం దినపత్రికలో ప్రచురణ కాగా విషయం తెలుసుకున్న నందన్ గౌడ్ ఆమెను చూసలి చలించిపోయి ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు గురువారం గృహ ప్రవేశం చేసి హామీని నెరవేర్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ముదిరాజ్ జేఏసి ప్రధాన కార్యదర్శిగా అన్నెపు దాస్



జగదేవ్‌పూర్, అక్టోబర్ 19, మనం న్యూస్ః గజ్వే ల్ నియోజకవర్గ ముది రాజ్ సంఘం జేఏసి ప్రధా న కార్యదర్శిగా అన్నెపు దాస్ నియమితుల య్యా రు. ఈ మేరకు గురువా రం ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. స్థానిక అమృత గార్డెన్‌లో జరిగిన ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ముదిరాజ్ జేఏసి నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జగదేవ్‌పూర్ మండలం ధర్మారం గ్రామానికి చెందినఅ న్నెపుదాస్‌ను నియోజకవర్గ జేఏసికి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. తనకు ఈ అవకాశం కల్పించిన మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు, యువజన అధ్యక్షులు హేమ సురేష్, మండల ఉపాధ్యక్షులు పిట్టల నర్సింలు, మండల ముదిరాజ్ సంఘం మహిళా అధ్యక్షురాలు కొన్నె జయమ్మ, ముదిరాజ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఓటమి భయంతోనే కాం(గ్రెస్ నేతలకు ఆఫర్లు

-మెదక్ అభ్యర్థిపై మాట్లాడి ఓట్లడుగు

-దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రండి

-చివరికి జింకల్ని కూడా సిద్దిపేటకు తరలించారు

-ప్రచారంలో పద్మారెడ్డిపై రోహిత్ విమర్శలు



పాపన్నపేట, అక్టోబర్ 19, మనం న్యూస్ః ఓటమి భయంతోనే ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులను కొనుగోలు చేస్తుందని మెదక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని పొడిచన్‌పల్లిలో ప్రచారం ప్రారంభించిన ఆయన ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా చర్చిలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెదక ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులను డబ్బులతో కొనుగోలు చేస్తుందని విమర్శించారు. తనది చిన్న వయస్సు అని తనపై చేస్తున్న విపరీత ఆరోపణలు మానివేయాలన్నారు. తన అభ్యర్థిత్వాన్ని ప్రశ్నిస్తే 18 ఏళ్లకే ఓటు హక్కును ఇచ్చిన భరాత రాజ్యాంగాన్ని అవమానించినట్లే అని దుయ్యబట్టారు. ఎమ్మెల్యే తనపైన ఆరోపణలు చేయడం ఆమేసి ఆమె మెదక్ నియోజకవర్గానికి ఏం చేశారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎమ్మెల్యేకు దమ్ముంటే నాలుగు తండాలకు వెళ్తే ఎవరి దమ్మేందో, ఎవరు అభివృద్ధి చేశారో తెలుస్తుందన్నారు. పద్మా దేవేందర్‌రెడ్డి ఓటమి భయంతో పూర్తిగా



మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని, దమ్ముంటే మెదక్ అభివృద్ధి గురించి మాట్లాడాలన్నారు. మెదక్ నుండి తరలిపోయిన కార్యాలయాల గురించి మాట్లాడి ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడగాలన్నారు. ఆఖరికి జింకలు కూడా ఎత్తుకెళ్లిన దొంగలు మెదక్ వచ్చి ఓట్లు అడుగుతున్నారన్నారు. కానీ మెదక్ ప్రజలు చైతన్యవంతులయ్యారని, భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అధికారంలో లేకున్నా సుమారు 300 బోరు మోటార్లు వేయించానని, అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేస్తానన్నారు. అంతకుముందు



జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని, గణపురం ఆయకట్టు ఎత్తు పెంచామన్న ఎమ్మెల్యే ఎక్కడ ఎత్తు పెంచారో నిరూపించాలని, వనదుర్గా ప్రాజెక్టు కింద ఉన్న రెండు కాలువల మరమ్మత్తులు చేపట్టామని అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటన్నారు. ఎన్నికలప్పుడు హామీలు ఇవ్వడం తర్వాత దాటవేయడం ఆమె నైజామన్నారు. మెదక్‌లో ఉన్న కార్యాలయాలను ఎత్తుకెళ్లిన దొంగ హరీష్‌రావు అని, చివరికి పోచారం అభయారణ్యంలో ఉన్న జింకలు కూడా ఆగలేవని విమర్శించారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమని, ఎమ్మెల్యే పద్మ దేవేందర్‌రెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు. కాగా గ్రామానికి చెందిన సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, యూత్ కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, దివంగత ఉపేందర్‌రెడ్డి తనయుడు వరుణ్‌రెడ్డి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, నిరలాక్షప్ప, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాస్, భరత్ గౌడ్, కలీం తదితరులు పాల్గొన్నారు.

## గజం భూమి ఆక్రమణకు గురైనట్లు నిరూపించినా బహిరంగ చర్చకు సిద్ధం

### మున్సిపల్ ఛైర్మన్ పాండు రంగారెడ్డి



అమీన్‌పూర్, అక్టోబర్ 19, మనం న్యూస్ ప్రతినిధిః అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధజలో బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ భూమి కబ్జాకు గురవుతుందన్న ఆరోపణపై ఆలయ ఆవరణలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ పాండు రంగారెడ్డి మాట్లాడుతూ దేవాలయ భూములకు సంబంధించి నిరాధార ఆరోపణలు చేయడం మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ స్థాయికి తగదన్నారు. గజం భూమిని కబ్జా చేస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమే అని పాండురంగారెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రసిద్ధ క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిల సహాయంతో అభివృద్ధి పథంలో తీసుకొని వెళ్తున్నామని, దేవాలయానికి సంబంధించిన భూములన్నింటినీ సర్వే చేయించి ప్రహారీ గోడ నిర్మిస్తున్నామనానరు. దీంతోపాటు అన్ని కుల సంఘాల విజ్ఞప్తి మేరకు గుట్టపై స్థలాలు కేటాయించి ఫంక్షన్ హాల్ నిర్మించే గురుతర బాధ్యత ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తీసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు వస్తున్నాయని ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ నిరాధార ఆరోపణలు చేస్తూ చిల్లర రాజకీయాలకు పాల్పడడడంస ఇగ్గుచేటన్నారు. దేవుడి భూములపై రాజకీయాలు చేయడం ఎవరికిసరికాదన్నారు. భవిష్యత్తులో ఇదే వైఖరి కొనసాగిస్తే ప్రజలు తరిమి తరిమి కొడుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా చండీదేవి అలంకారంలో దర్శనమిచ్చిన దుర్గమ్మ

-ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

-శ్రీరామ్ యూత్ అధ్యక్షులు బీరప్ప, రాజు

జగదేవ్‌పూర్, అక్టోబర్ 19, మనం న్యూస్ః శ్రీ దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో గ్రామస్తులందరూ అష్ట ఆరోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని శ్రీరామ్ యూత్ అధ్యక్షులు బీరప్ప, రాజులు అన్నారు. గురువారం మండల కేంద్రమైన 14వ వార్డు నబీనగర్ శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత నవరాత్రుల్లో భాగంగా పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు రఘు మాట్లాడుతూ ప్రతి ఏటా ఐదవ రోజున స్వర్ణకవచాలంకృత దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తారు. అయితే ఈసారి చండీ అలంకారానికి మార్చింది వైదిక కమిటీ. దీనికి ప్రత్యేక కారణం కూడా ఉంది. ఈ ఏడాది అధిక శ్రావణ్, తిథిలో హెచ్చుతగ్గుల తేడా రావడంతో ఈ ఏడాది అమ్మవారి అలంకారాల్లో కూడా మార్పులు చేయాల్సి వచ్చిందన్నారు. పండితులు మహాచండీ దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. ఆదిపరాశక్తి అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకి అయిన బెజవాడ కనకవుర్గమ్మ పుణ్యక్షేత్రంలో దసరా మహోత్సవాలు ఐదవ రోజుకు చేరాయి. ఇవాళ మహా చండీ రూపంలో భక్తులకు అమ్మవారు దర్శనమిస్తున్నారు. దేవతల కార్యసిద్ధి,



దుష్టశిక్షణ, విష్ట రక్షణ కొరకు మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతి, త్రిశక్తి రూపిణిగా శ్రీ మహాచండీగా ఉద్భవించింది. శ్రీ మహాచండీ అమ్మవారిని ప్రార్థిస్తే సర్వదేవతలను ప్రార్థించినట్లే అంటున్నారు పండితులు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం

### కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 19, మనం న్యూస్ః ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి క్రేజ్ పెరిగిందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి ప్రజల్లో క్రేజ్ పెరిగిందని, అది చూసి ఓర్వలేక రేవంత్‌రెడ్డిపై నిరాధారమైన నిందలు వేస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో డబ్బులు, మద్యం పంచకుండా ఎన్నికల్లో పాల్గొంటామని అమరవీరుల సాక్షిగా ప్రమాణం చేస్తామని, సీఎం కేసీఆర్ కూడా ఇదే ప్రమాణం చేయాలని రేవంత్‌రెడ్డి గన్‌పార్క్‌కు వెళ్తే ఆయనను అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉన్నారని, ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు కొండం శ్రీనివాస్‌రెడ్డి, గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, దేవదాసు, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# గులాబీల గుండెల్లో దడ పుట్టిస్తున్న కాట శ్రీనివాస్ గౌడ్

**-బహిరంగ సభకు భారీగా హాజరైన జనం**

**-మాయమాటలతో మహిపాల్‌రెడ్డి మోసగిస్తున్నాడంటూ ఆగ్రహం**


రామచంద్రాపురం, అక్టోబర్ 19, మనం న్యూస్ ప్రతినిధిః రామచంద్రాపురం పట్టణంలోని సండే మార్కెట్ ఆవరణలో పట్టణ అధ్యక్షులు ఈశ్వర్‌సింగ్ ఆధ్వర్యంలో గురువారం భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. దీంతో కాంగ్రెస్ జెండాలతో నసంద్రంగా ఆర్‌సిపురం సండే మార్కెట్ మారిపోయింది. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సంవత్సరాలు ఉన్నప్పుడు గుర్తురాని పనులు ఇప్పుడు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నవరత్నాలు పదేళ్ల నుండి గుర్తు రాలేదా అని ధ్వజమెత్తారు. ప్రజలు రెండుసార్లు నమ్మి అధికారం ఇచ్చారని, ఈసారి కూడా మోసపోవద్దని సూచించారు. నీ మాటలు, నీ గుండెల్లో భయం మొదలైందని, అందుకే లీడర్లను పిలుచుకొని బేరసారాలు మాట్లాడుతున్నావని, డబ్బులు ఇచ్చి వారిని కొనుగోలు చేస్తున్నావు కానీ ఓటు వేసే వారు మంచి చెడు చూస్తారన్నారు. మరోసారి మహిపాల్‌రెడ్డి గెలిచాడంటే ప్రజలకు అన్యాయం మాత్రమే జరుగుతుందని, ప్రజలు మేల్కొని కాంగ్రెస్



పార్టీకి ఓటేసి ప్రజా సంక్షేమానికి మార్గం సుగమం చేయాలని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు , భారీగా యువత, మహిళలు పాల్గొన్నారు.





## నేడు వనదుర్గామాతకు బోనాల సమర్పణ



పాపన్నపేట, అక్టోబర్ 19, మనం న్యూస్ః ప్రసిద్ధి చెందిన ఏడుపాయల శ్రీ వనదుర్గామాత దేవస్థానంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం మహాలక్ష్మి దేవిగా వనదుర్గామాత భక్తులకు దర్శనమిచ్చారు. కాగా శుక్రవారం ఉదయం 10 గంటలకు అమ్మవారికి బోనాలు తీయడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ఛైర్మన్ బాలా గౌడ్, ఈఓ పి. మోహన్‌రెడ్డి కోరారు.

### దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ దంపతులు

మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి దంపతులు గురువారం ఏడుపాయల శ్రీ వనదుర్గామాతను దర్శించుకున్నారు. అనంతరం దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి సాదర స్వాగతం పలికి సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వరి ధాన్యం సేకరణలో ఇబ్బందులు తలెత్తరాదు

**ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**



సంగారెడ్డి, అక్టోబర్ 19, మనం న్యూస్ః రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో 2023-24 వానాకాలం వరిధాన్యం కొనుగోళ్లపై అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లు, వ్యవసాయ శాఖ, ఎంఎల్ఎస్ పాయింట్ ఇంచార్జ్‌లతో సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరిధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని, ముందు వచ్చిన ధాన్యం కొనాలని, వెంటనే ఆన్‌లైన్ చేసి మిల్లర్లకు పంపాలన్నారు. మిల్లర్లు ధాన్యం రాగానే వెంట వెంటనే దించుకోవాలని సూచించారు. ఏ గ్రేడ్ రకానికి రూ. 2203, సాధారణ రకానికి రూ .2183లు లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయ్, డిఎస్ఓ వనజాత, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, డిసిఓ ప్రసాద్, ఏఓలు, రవాణాశాఖ అధికారులు తదితరులు ఉన్నారు.



## కేతకి సంగమేశ్వర ఆటో ఫైనాన్స్ సౌజన్యంతో అన్నదానం

సదాశివపేట, అక్టోబర్ 19, మనం న్యూస్ః సదాశివపేట పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద జై భవాని యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో జరుగుతున్న 22వ వసంత శరన్నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజున కేతకి సంగమేశ్వర ఆటో ఫైనాన్స్ సౌజన్యంతో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతా సాయి, వైస్ ఛైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు ఆకుల శివకుమార్, సాతాని శ్రీశైలం, చిల మల్లన్న, పులిగుండ్ల వీరేశం, ఫైనాన్స్ భాగస్తులు తాటికొండ కాశీనాథం, సరాపు చంద్రయ్య, అనుముల సాయిరాజు, మాశెట్టి ప్రకాశం, ప్రవీణ్, జైభవాని యూత్ సభ్యులు కల్లెం సంగమేశ్వర్‌రెడ్డి, కొవ్వూరి శంకర్ గౌడ్, మఠం రాచన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అద్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా అన్నదానం నిర్విరామంగా జరుగుతుందని, ఇందుకు సహకరిస్తున్న కేతకి సంగమేశ్వర ఆటో ఫైనాన్స్ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు.





## వరి ధాన్యం సేకరణలో ఇబ్బందులు తలెత్తరాదు

**-పారదర్శకంగా ధాన్యాన్ని సేకరించాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి**

సిద్దిపేట, అక్టోబర్ 19, మనం న్యూస్ ప్రతినిధిః వరిధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం సంబంధిత అధికారులతో, మిల్లర్ల ప్రతినిధులతో సమీకృత జిల్లా కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా ధాన్యం సేకరణ నిర్వహించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధర అందేలా చూడాలన్నారు. జిల్లాలో 420 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయబడుతుందన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో కావాల్సిన సామాగ్రితోపాటు మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలన్నారు. కేంద్ర నిర్వాహకులు, రైతులు తెచ్చే ధాన్యం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చైతన్యం తీసుకురావాలన్నారు. నిర్ధేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులు సమకూర్చాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. సేకరించిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్, జిల్లా ఏఓ శివప్రసాద్, రవాణా అధికారి జనార్ధన్‌రెడ్డి, మార్కెటింగ్ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడా పోటీలు



పాపన్నపేట, అక్టోబర్ 19, మనం న్యూస్ః మండలంలోని కుర్తి వాడలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు గురువారంతో ముగిశాయి. పోటీల్లో విజేతగా జై మాత జట్టు, రన్నర్‌గా దసరా జట్టు నిలిచాయి. ఈ సందర్భంగా స్థానిక ఎంపిటిసి, యువజన కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ గౌడ్ క్రీడా కారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఈటి విజయ్‌కుమార్, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

# దద్దరిల్లిన దౌల్తాబాద్

దౌల్తాబాద్, అక్టోబర్ 19, మనం న్యూస్: జై తెలంగాణ... జైజై తెలంగాణ.. జై కేసీఆర్... జైజై కేసీఆర్... ప్రభాకర్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ దౌల్తాబాద్ దద్దరిల్లింది. గురువారం రోజున ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి దౌల్తాబాద్ శివారులోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించగా మండల వ్యాప్తంగా భారీగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బిఆర్ఎస్ నినాదాలతో దౌల్తాబాద్‌ను దద్దరిల్లేలా చేశారు. దుబ్బాక గడ్డపై బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమని, ఇందుకు దౌల్తాబాద్ కార్యక్రమమే నాంది అని వారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి, దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ బంగారు తునకగా మారిందని, ఎంతో మంది ఇతర రాష్ట్రాల ప్రజలకు జీవనోపాధి కల్పించే రాష్ట్రంగా ఎదిగిందన్నారు. ఒకనాడు ఇక్కడి నుండి పక్క రాష్ట్రాలకు వలస వెళ్లిన వారంతా నేడు ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణకు వలస వచ్చి ఇక్కడ





కూలీపని చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారన్నారు. తెలంగాణ ఏర్పడకముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాడు చేయని అభివృద్ధి నేడు ఏవిధంగా చేస్తుందని ఆయన విమర్శించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో శ్రీకాంతాచారి మరణానికి కారణం కాంగ్రెస్ పార్టీయే అని, తెలంగాణ ఏర్పాటును ముందుగానే ప్రకటిస్తే శ్రీకాంతాచారి మనతో కలిసి ఉండేవాడని భావోద్వేగానికి గురయ్యారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై ఒక్కసారైనా నోరు మెదపని రాహుల్‌గాంధీ, గిరిజన యూనివర్సిటీపై మాట్లాడని వ్యక్తి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై ఒక్కసారి కూడా బీజేపీపై మాట్లాడకుండా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. విభజన హామీలపై కేంద్రాన్ని ఏనాడు కూడా కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించలేదని, ఇందుకు వారికి తెలంగాణలో పర్యటించే అర్హతే లేదన్నారు. నేటికీ కేంద్రం సహకారం లేకపోయినా సీఎం కేసీఆర్ దూరదృష్టితో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కర్ణాటకలో



కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వందరోజుల్లోనే బొందపెట్టి వాటిని అమలు చేయలేక తలలు పట్టుకుంటున్నారు. కర్ణాటకలో రైతులకు ఐదు గంటల కరెంటు కూడా ఇవ్వలేమని చేతులెత్తేసిన దద్దమ్మ పార్టీ కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏ విధంగా న్యాయం చేయగలదో చెప్పాలన్నారు. నోటికొచ్చినట్లుగా హామీలు ఇవ్వడం కాదు సాధ్యమయ్యే హామీలు, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయాలని హితవు పలికారు. అంతేకాకుండా ల్యాండ్ మాఫియాకు కేరాఫ్ అడ్రస్‌గా పిసిసి చీఫ్ నిలిచారని, టికెట్ల కోసం కోట్ల సొమ్ముతోపాటు భూములు రాయించుకుంటున్న రాబందు రేవంత్ అని దుయ్యబట్టారు. రిమోట్ పాలన గురించి కాంగ్రెస్ పార్టీ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటేనని బీజేపీ చెప్పినట్లుగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఢిల్లీలో ఉంటే బిఆర్ఎస్ పార్టీ హై కమాండ్ రాష్ట్రంలోని ప్రజలే అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ మూడువందల రోజులు ముక్కు నేలకు రాసినా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మరన్నారు. కావున వచ్చే ఎన్నికల సందర్భంగా మాయమాటలతో మోసగించే కాంగ్రెస్ పార్టీకి విస్మరించి ప్రజా సంక్షేమానికి పాటుపడే బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరిన సుమారు 300 మందికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశానికి వెన్నుముక

**-యువతకు బీజేపీ అధిక ప్రోత్సాహం**


**-గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి**

**-దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

దుబ్బాక/రాయపోల్, అక్టోబర్ 19, మనం న్యూస్: ప్రపంచలోనే అత్యంత చురుకైన, యుక్త వయసు కలిగిన దేశంగా భారతదేశం నేడు నిలుస్తుందని, దేశంలో యువతకు, యువత తెలివికి కొదువ లేదని దేశానికి యువత వెన్నుముక అని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు. ఉడుకు రక్తం ఉన్న యువతే నేటి దేశానికి అత్యవసరమని గ్రహించి బీజేపీ పార్టీ యువతకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, ఎప్పటికప్పుడు యువతకు అన్ని రకాల సంక్షేమ పథకాలు, విద్యావకాశాలు, శిక్షణలు ఇప్పించడం జరుగుతుందన్నారు. గురువారం రాయపోల్ మండలంలోని ముంగిస్‌పల్లి, వీరానగర్, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లో ఉదయం ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం



నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేండ్లు అధికారంలో ఎంపిగా ఉన్నా దుబ్బాకపై సవతి తల్లి ప్రేమ చూపించిన కొత్త ప్రభాకర్‌రెడ్డి ఇప్పుడు గెలిస్తే అభివృద్ధి చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజలు యువకులు ఆలోచన చేయాలని, సిద్దిపేట, గజ్వేల్ కోసం



పని చేసే వారు కావాలో, నిత్యం దుబ్బాక కోసం పని చేసే తాను ఎమ్మెల్యే కావాలో ఆలోచన చేసి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. పదేండ్లుగా ఎంపిగా వీరానగర్ గ్రామానికి ఒక్కసారి కూడా ఎంపి రాలేదని, ఎంపి నిధుల నుండి గడిచిన పదేళ్లలో ఎన్ని నిధులు మంజూరు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో దుబ్బాక కారు టైర్ పంచర్ చేసి కమలం జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు మంతూరు గ్రామ ఉప సర్పంచ్ రూప నర్సింలు, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాదాసు వెంకట్‌గౌడ్, స్వామి, రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి, రవిందర్ గౌడ్, నర్సింలు, లక్ష్మణ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**-బీజేపీలోకి భారీగా చేరికలు**

రాయపోల్ మండల పరిధిలోని రామ్‌సాగర్, వీర నగర్, అంకిరెడ్డిపల్లి గ్రామాల్లోని యువత పెద్ద ఎత్తున ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ పార్టీలో కొత్త, పాత అనే భేదం ఉండదని, అంతా సమానమేనని, అందరి కృషితోనే బీజేపీ ముందుకు సాగుతుందన్నారు. యువత తలుచుకుంటే రాష్ట్రాలే కూలిపోతాయని, రానున్న రోజుల్లో యువతకు మరింత భరోసానిచ్చే విధంగా ప్రత్యేక ప్రణాళిక చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుభాష్‌రెడ్డి, పుట్ట వంశీ, మచ్చ శ్రీనివాస్, సుంకోజి ప్రవీణ్‌కుమార్, మెరుపుల సాయి గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.









# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...





సిద్దిపేట రూరల్/అర్బన్, అక్టోబర్ 19, మనం న్యూస్: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను గురువారం ఆరవ రోజు సంబురంగా జరుపుకున్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహించారు. ప్రతి రోజు ఫైళ్లతో బిజీగా గడిపే మహిళా ఉద్యోగులు బతుకమ్మలను అందంగా పేర్చి బతుకమ్మ పాటలను పాడుతూ ఆడారు. జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల దంపతులు, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సిపి శ్వేతలు పాల్గొని గౌరీ మాతకు పూజ చేశారు. అధికారులందరూ సాంప్రదాయ దుస్తుల్లో కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ పండుగను జరుపుకోగా కలెక్టర్ కార్యాలయానికి కొత్త శోభ సంతరించుకుంది. 24వ వార్డు మహిళా సమైక్య భవనంలో వార్డు మహిళలతో కలిసి బతుకమ్మ చీరను ధరించి మున్సిపల్ ఛైర్మన్ మంజుల బతుకమ్మను పేర్చి బతుకమ్మను ఆడారు. తొమ్మిది రోజుల పాటు ఎలంగాణ ఆడపడుచులు పెద్దపీట వేస్తూ ఆడే పండుగ బతుకమ్మ పండుగ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా ప్రత్యేక హోదా కల్పించి ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ చీరను అందిస్తుందని మున్సిపల్ ఛైర్మన్ మంజుల అన్నారు.











